కేంద్ర పథకాలు మారుమూల ప్రజలకు చేరాలి

కేంద్ర కమర్షియల్, ఇండస్ట్రియల్ శాఖామంత్రి సోం ప్రకాష్

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతం లోని ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే వికసిత్ భారత సంకల్ప యాత్ర చేపట్టినట్టు కేంద్ర కమర్షియల్, ఇండస్ట్రియల్ శాఖామంత్రి సోం ప్రకాష్ తెలిపారు. శనివారం కరప మండలం నడకుదురు గ్రామ పంచాయతీ పరిధిలో గల కుసుమ సత్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరాలని వికసిత్ భారత సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండా లని ప్రధానమంత్రి సంకల్పం అని అన్నారు. దీని కోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వ యంతో పనిచేసి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలలో చైతన్యం తెచ్చేలా అధికారులు ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. యువతకు మెరుగైన ఉపాధి ఇవ్వాలని, వారి జీవన పరిణామాలు సంతృప్తి స్థాయిలో పెరిగేలా చర్యలు తీసుకోవా లని తెలిపారు. వికసిత భారత్ సంకల్పయాత్ర స్టేట్ కోఆర్డినేటర్ వేటుకూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్యక్ర మాలు అట్టడుగున ఉన్న ప్రజలకు కూడా అందాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. సుమారు 130 పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ పథకాలు అన్నింటిని పేదలకు అందించాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. కరోనా సమయంలో 130 కోట్ల మంది ప్రజలకు కరోనా వ్యాక్సిన్ రెండు డోసులు ఉచితంగా అందించారని ఆయన తెలిపారు. ప్రతి పేదవాడికి ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ప్రతినెల అందిస్తున్నట్టు తెలిపారు.

జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ వికసిత్ భారత సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు రాని వారిని గుర్తించి అందించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందని వారు ఉంటే వారికి ప్రభుత్వ పథకాలు అందించ నున్నట్టు తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబరిచిన వారిని, క్రీడాకారులను సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ ఏం రమణా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కే భారతి సౌజన్య, జెడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, ఎన్‌జి రంగా యూనివర్సిటీ డైరెక్టర్ చింతా ఈశ్వరరావు, నడకుదురు సర్పంచ్ దేగల లలిత కుమారి, అరట్ల కట్ల సర్పంచ్ సత్య వేణి, జిల్లా బిజెపి అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - అమలాపురం : త్వరలో జరగబోయే గ్రూప్ 2 & 1 పరీక్ష వ్రాయబోయే ఆశావాహుల కొరకు ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన సదస్సు, ఉచిత స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవా లని విజయవాడ డిసిపి మోకా సత్తిబాబు నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. శనివారం అమలాపురం స్వయంప్రభ హొటల్‌లో ఈ కార్యక్ర మానికి సంబంధించిన కరపత్రాన్ని సత్తిబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్, ఉచిత శిక్షణ, పోలీస్ అభ్యర్థులకు మాక్ సెలక్షన్స్ విద్యాసంబంధ కార్యక్రమాలు నిర్వహించామని వాటి ద్వారా వంద మంది పైబడి వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించారని అన్నారు. ఈనెల 24వతేదీ జరగబోవు అవగాహన సదస్సు, ఉచిత స్టడీ మెటీరియల్ కార్యక్రమమును నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 100మందికి ఉచిత స్టడీ మెటీరియల్, మరో 100 మందికి ప్రిలిమినరీ కొరకు ఉచిత శిక్షణ ఇవ్వబడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రేవు తిరుపతిరావు, వికెసి పార్టీ నాయకులు బొంతు రమణ, గెద్దాడ బుద్ధరాజు, గూటం సాయి, మెండి రమేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారాజు, మంగం సుధాకర్, కట్టుంగ అంజి, మల్లాడి హరిబాబు, గూడాల నాగరాజు, రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం అధ్యక్షురాలు పి.రజని, రాపాక మహేష్, దాసరి పటేల్ బాబు, దాసరి సత్తిబాబు, ఉండ్రు సత్యనారాయణ, నాని, నందిక వెంకటేశ్వరరావు, తాడి శేఖర్, బాల విజయ్, మాకే సిద్దు, గంటి చిరంజీవి, గెద్దం ప్రదీప్, బీర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 9912703454, 8179012227 నెంబర్లను సంప్రదించవచ్చు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగభద్రత కల్పించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.26000 వేతనం తో పాటు, ఉద్యోగ భద్రత కల్పించి, మ్యాండీస్ విధానం రద్దు చేయాలని ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏఎన్.వి మహేష్ డిమాండ్ చేశారు. శనివారం గోపాల పురంలో మహేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధనకై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి పలు రూపాలలో విజ్ఞప్తి చేస్తున్నప్పటికి ప్రభుత్వం బాధ్యతారాహి త్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాలో ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొని విజయవంతం చేసి తమ సమస్యను సీఎం దృష్టికి వెళ్లి డిమాండ్ల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మార్పు అవాస్తవం

విశాలాంధ్ర - జగ్గంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జిని మారుస్తారనే వార్తలు అవాస్తవమని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు క్యాడర్ వెల్లడించారు. చంటిబాబు అనుచర ప్రజా ప్రతిని ధులు, పార్టీ నాయకులు శనివారం నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, కిర్లంపూడి ఎంపిపి తోట రవి, గండేపల్లి వైస్ ఎంపిపి కుంచె రాజా, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ మీడియాలో వచ్చిన వార్తలతో కార్యకర్తల్లో నిరుత్సాహం వచ్చి అయోమయ పరిస్థితి ఏర్పడుతున్నదని అన్నారు. ఎమ్మెల్యే చంటి బాబు వల్ల పార్టీకి ఎటువంటి నష్టం జరగలేదని, వైసిపి జగ్గంపేట నియోజకవర్గ క్యాడర్ అంతా ఎమ్మెల్యే వెంటే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, కాండ్రెగుల సర్పంచ్ బొదిరెడ్డి చక్రరావు, వైసిపి నాయకులు ఇళ్ళ అప్పారావు కాపు, దోమల గంగాధర్, కంచి లక్ష్మణ దొర, పరిమి బాబూ, తోట గాంధీ, ఒంటిపల్లి రామన్నదొర, శ్రీ వత్సవాయి సత్యన్నారాయణ రాజు, బోధ శివకుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

అడిగే గొంతును నొక్కేస్తున్న జగన్

విశాలాంధ్ర - జగ్గంపేట : అడిగే గొంతును నొక్కేస్తూ, ప్రశ్నించే గొంతును తొక్కేస్తు రాష్ట్రంలో జగన్ దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆరోపించారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద అంగన్వాడిలు చేస్తున్న నిరసనలు శనివారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఆ నిరసనలకు నవీన్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా చర్చలు జరిపి వాటిలో కొన్నింటిని నెరవేర్చడం జరుగుతుంద న్నారు. జగన్ ప్రభుత్వం మాత్రం అణగ తొక్కే ధోరణి కొనసాగిస్తుందన్నారు. మీ న్యాయమైన కోర్కెలను సైతం తీర్చలేని ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు నాయకులు పాల్గొన్నారు.

అమలాపురంలో లలిత జువెలరీ ప్రారంభం

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన షో రూమ్ శనివారం ప్రారంభమైంది. అమలాపురంలో లలిత జువెలరీని రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్. ఎంపీ చింత అనురాధ ప్రారంభించారు. లలిత జువెలరీస్ యజమాని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు. మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, తుని నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ రుద్రరాజు నానీరాజు, మున్సిపల్ కౌన్సిలర్ దొంగ నాగ సుధారాణిచిన్న, నాగరపు వెంకటేశ్వరరావు, గోవ్వాల రాజేష్, కొర్లాటి దుర్గాబాయి, ఏడిద శ్రీను, చిత్రపు రామకృష్ణ, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు కల్వకొలను తాతాజీ, దొమ్మేటి సాయిబాబు, మోకా వెటంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : తెలుగుదేశం నాయకులు, పట్టణ 4వ వార్డ్ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ పుట్టినరోజును పురస్కరించుకొని 54 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం స్థానిక భవిత పాఠశాలలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి బాలాజీ చౌక్ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, పెండ్ర శ్రీను, కోణాల వెంకటరమణ, భజంతుల మణి, తెలుగుదేశం పార్టీ నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, బొరుసు శ్రీనివాస చక్రవర్తి, మండపాక అరక్ రాజు, అనంతారపు రాజు, వైబోగుల సుబ్బారావు యాదవ్, బెల్లాని శ్రీను కార్యకర్తలు, గోపి అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు.

ఇంధన పొదుపు మనందరి బాధ్యత

విశాలాంధ్ర - సామర్లకోట : విద్యార్థి దశ నుండి ఇందన వనరుల వినియోగం పై అవగాహన కలిగి పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రభాకరరావు పేర్కొన్నారు. శనివారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ అయోధ్య రామపురంలో విద్యార్థులకు విద్యుత్ ఉపకరణాల వినియోగం పొదుపు పై ప్రధాన ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి 20వ తేదీ ముగింపు కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో బహుమతులు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు స్థానిక ఏడిఈ కే రాంబాబు, ఏఈ పి.రమేష్ కుమార్ తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్ ఉబా లక్ష్మణరావు, లైన్ మెన్ గోపాల్ చంటి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకులో దొరబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట సచివాలయం -2 పరిధిలో శనివారం గడపగడపకు వైఎస్ఆర్సిపి కార్యక్రమాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ అయిన ఊబా జాన్ మోజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు హౌసింగ్ చైర్మన్ దొరబాబుకు ఘనంగా హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత నాలుగున్నర సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ సేవలపై దొరబాబు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, ఇంకా కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, ఆవాల లక్ష్మీనారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, పాగా సురేష్ కుమార్, వార్డు ప్రజలు, వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలలో యంయల్‌ఎ

విశాలాంధ్ర -పెరవలి : జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి సుపరిపాలన కొనసాగుతున్నదని యం యల్ ఎ. శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలోని కాకరపర్రు గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, హెల్త్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. ఇందులో భాగంగానే సి క్లాస్ లంకభూముల లీజు పట్టాలను లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈసందర్భంగా అదే గ్రామానికి చెందిన కొందరు మహిళలు అనేక సమస్యలను యం యల్ ఎ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ, జడ్పీటీసీ, స్టేట్ డైరెక్టర్, జేసియస్ మండల ఇన్‌చార్జి, గ్రామ సర్పంచ్, మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

SUMMONS/NOTICE FOR SERVICE BY ADVERTISEMENT IN A NEWS PAPER IN THE HON'BLE VI ADDL. DISTRICT & SESSIONS JUDGE, AT KAKINADA
O.S.No.38 of 2019

BETWEEN:
Veera Venkata Srinadh Raju and another ...Plaintiffs
AND
Medimetla Prasad @ Dorababu and others ...Defendants
To,
1.Medimetla Prasad @ Dorababu, S/o Satyanarayana, 2. Koripella Venkata Raju, S/o Satyanarayana Murthy, 3.Chikalla Ramachandra Rao, S/o Not Known to Plaintiffs 4. Srihari Rao Chundru, S/o Shri Sri Venkanna 5.Nandikolla Veeraju, S/o Not Known to Plaintiffs 6.Koripella Suryakantham W/o Late Koripella Venkataraju 7. Koripella Ramchendar Rao S/o Late Koripella Venkataraju 8.Garigipati Sri Devi D/o Late Koripella Venkataraju 9.Chodi Manorama D/o Late Koripella Venkataraju 10.Muthayala Bharathi D/o Late Koripella Venkataraju

WHEREAS the Petitioner shere in i.e. Veera Venkata Srinadh Raju, S/o Venkata Satyanaryana Raju, R/o Kakinadahas preferred the above O.S. No. 38 of 2019 against certain Respondents. The Respondent No.2 in the above case who is Koripella Venkata Raju, S/o Satyanarayana Murthy, R/o Machavaram, Rayavaram Mandalam, Ramachandrapuram, A.P. died on 14-08-2020. Since No.6 to No. 10 are the legal heirs of Mr. K. Venkata Raju, all No.6 to No. 10 are hereby summoned to appear in court in person or by the pleader in the above captioned case.

The Hon'ble Court was pleased to post the matter on **28-12-2023.** Therefore, No. 6 to No. 10 are hereby given notice as legal representatives of Late Koripella Venkata Rajuto appear before the Hon'ble Senior Civil Judge, At Kakinada on the next date of hearing at 10:30 AM to answer the same, failing which, the case would be disposed off exparte. Hence, this notice.

// By order of the Hon'ble court //

Sd/- Vankina, Allu & Partners (Advocates)
Flat No. 301, Plot No.450,K.K. Plaza, 100 Feet Road,Madhapur, Hi-Tech City, Hyd-500 081.**Cell: +91 95815 76977**

మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర - కరప : మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం ప్రదర్శించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బిరుద సరస్వతి అప్పారావు అధ్యక్షత వహించగా ఎంఈఓ కెబి కృష్ణవేణి ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఎంపీపీ పింకీ శ్రీ లక్ష్మీ సత్తిబాబు, జడ్పిటిసి వై.సుబ్బారావు, ఆర్‌జెడి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎంపీటీసీ పద్మావతి, విద్య కమిటీ చైర్మన్ కాకి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలు జేసీ తేజ్ భరత్ తనిఖీ

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : అంగన్వాడీ కార్యకర్తలు, సహయకుల సమ్మె కార ణంగా అంగన్వాడీ కేంద్రాల లోని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజ మండ్రి అర్బన్ లింగాల పేట, రాజ మహేంద్రవరం రూరల్ హుకుంపేట (120) అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జేసీ తేజ్ భరత్ వివరాలు తెలియచేస్తూ, జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 1556 అంగన్వాడి కేంద్రాలలో ముగ్గురు చొప్పున వాలంటీర్ల ను ఏర్పాటు చేసి పిల్లల సంరక్షణ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం కింద సమీపంలోని స్కూల్ నుంచి ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు క్రమం తప్పకుండా అందచేసే టి హెచ్ ఆర్ పోషణ కింద పాలు, కోడి గుడ్డులను అందిస్తున్నట్లు తెలిపారు. తల్లి దండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు యధావిధిగా పంపాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలతో జాయింట్ కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న ఆహారం, ఆటలు పాటలు తదితర అంశాలపై మాట్లాడడం జరిగింది. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ కుమారి, రూరల్ తహశీల్దార్ పి. చిన్నారావు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

విధి నిర్వహణతో పాటు ప్రజలకు సేవ సంతృప్తి

విశాలాంధ్ర - సీతానగరం: విధి నిర్వహణతో పాటు ప్రజలకు సేవ సంతృప్తి అంటున్న కో ఆపరేటివ్ సిబ్బంది. మండ లంలో చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో శనివారం కో ఆపరేటివ్ బ్లడ్ డోనర్స్‌చే ఎ. సుధాకర్ అసిస్టెంట్ రిజిస్టర్, తోట రామారావు విశ్రమ డిజిఎం వారి ఆధ్వర్యంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు డాక్టర్ బాబు ముఖ్య అతిథిగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కో ఆపరేటివ్‌లో విధులు నిర్వహిస్తూ తీరిక దొరికినప్పుడు రక్తదాన శిబిరాలను ధన్వంతరి, సంజీవిని, సూర్య వంటి బ్లడ్ బ్యాంకులు ద్వారా రక్తాన్ని సేకరించి దీనిలో 50 శాతం తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. కోఆపరేటివ్ ఉద్యోగస్తులకు అవసరమైన ప్పుడు రక్తాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్త దాతలు రక్తం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీల ముఖ్య కార్యనిర్వాహాధికారులు పి సుబ్బరాజు, ఎమ్ రామకృష్ణ, పి వి సూర్యనారాయణ, సొసైటీ సిబ్బంది, రక్త దాతలు పాల్గొన్నారు.

జనసేన గెలుపునకు కృషి

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గంలో జనసేనను మంచి మెజారిటీతో గెలిపించాలని జనసేనాని పవన్ కళ్యాణ్ రాజానగరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి బత్తుల బలరామకృష్ణకు సూచించారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌ను బత్తుల బలరామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమించి, ఎవరు ఊహించని రీతిలో రాష్ట్రం మొత్తం రాజానగరం నియోజకవర్గం వైపే చూసేలా చూస్తానన్నారు.

దివ్యాంగుల సమస్యలు జనసేనతోనే పరిష్కారం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు జనసేన పార్టీతోనే పరిష్కారం అవుతా యని, వారికి ఇచ్చే పింఛనును ప్రభుత్వం 6వేలకు పెంచాలంటూ జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కాకినాడ సిద్ధార్థ నగర్లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో వృద్ధులకు ఇచ్చే పింఛను జనవరి ఒకటి నుంచి వారికి 3వేలు ఇవ్వనుందన్నారు. 3వేలు ఇచ్చే దివ్యాంగులకు 6వేల రూపాయలు పెంచాలన్నారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్లో దివ్యాంగుల సమస్యల గురించి చర్చించకపోవడం దారుణన్నారు. దివ్యాంగులకు పూర్తి న్యాయం జనసేన పార్టీ ద్వారానే జరుగుతుందని జనసేన నాయకులు అన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు వాసిరెడ్డి శివ, కర్రి శ్రీను, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, వీరబాబు, సత్తిబాబు, ఆదినారాయణ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కాళీకృష్ణకు డాక్టరేట్

విశాలాంధ్ర-దేవరపల్లి: తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లికి చెందిన ప్రముఖ వాణిజ్యవేత ఆర్యవైశ్య ప్రముఖుడు శ్రీకాకుళపు కాళీకృష్ణ కు చెన్నై గ్లోబల్ యూనివర్సిటీ శనివారం నాడు గౌరవ డాక్టరేట్ యంగ్ అచీవర్ అవార్డ్ అందజేసింది. చెన్నై యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం. మాధవన్ అవార్డును అందజేశారు. శ్రీకాకుళపు కాళీకృష్ణ వాణిజ్య వేతగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆర్యవైశ్య సంఘాలకు పేద బడుగు, బలహీన వర్గాలకు విశిష్ట సేవలు అందించారు. గత పుష్కరాల సమయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం తో పాటు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివిధ సామాజిక సేవలు అందజేయడానికి కాళీ కృష్ణ ముందు ఉన్నారు. జిల్లా ఆర్యవైశ్య సేవాదళ్ ఛైర్మన్ గా అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ కమిటీ సహాయ కార్యదర్శిగా విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా కాళీ కృష్ణ మాట్లాడుతూ శనివారం చెన్నైలో గౌరవ డాక్టరేట్ తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గుడివాడ వేణుగోపాల్ సిరిముప్ప శ్రీనివాస్ శ్రీకాకుళపు కాశీ విశ్వనాథం కొత్తగుండి బాబురావు సుతాపెల్లి రామారావు ప్రగళ్లపాటి ప్రసాద్ నూలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని పొట్టి శ్రీరాములు స్మృతి పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్ అన్నారు. పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి పురస్కరించుకొని దేవరపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిలో 58 అడుగులు పొట్టి శ్రీరాములు ఏర్పాటు చేయాలని, గన్నవరం ఎయిర్పోర్ట్ కి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని రాష్ట్రప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పంపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు పరిరక్షణ కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీకాకుళం కాళీ కృష్ణ ఆర్యవైశ్య ప్రముఖులు తీగల బలరామయ్య కొత్తకొండ బాబురావు ఎం శ్రీని వాస్ పి దుర్గారావు వెంకటరమణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.అనంతరం గుడివాడ వేణుగోపాల్‌ను ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీ వర్కర్లకు మద్దతు

విశాలాంధ్ర-గోకవరం: తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం గ్రామ తహసిల్దార్ కార్యాల యం వద్ద అంగన్వాడి వర్కర్లు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లకు గోకవరం జనసైనికులు, టిడిపి శ్రేణులు, వైఎస్సార్‌సీపీ నాయకులు వారికి మద్దతు తెలుపుతూ మీడియాతో మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేల రూ. తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీ ర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఐసి.డీఎస్ కి బడ్జెట్ పెంచాలని ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని హెల్పర్ల కు ప్రమోషన్పై నిబంధనలు రూపొందించాలని ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి పాఠం శెట్టి సూర్యచంద్ర, గ్రామ కమిటీ మండల నాయకులు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గునుపే భరత్, మండల టిడిపి నాయకులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ వరసాల ప్రసాదు, అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్మి కులు నిర్వహిస్తున్న సమ్మె శనివారం 5వ రోజుకు చేరుకుంది. మండలంలోని అంగ న్వాడి కార్మికులు 120 మంది టీచర్లు, ఆయాలు ఉండ్రాజవరం తహసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహిం చారు. అనంతరం గ్రామంలో ర్యాలీగా వెళ్లి, గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం ఏర్పరిచారు. ఈ సందర్భంగా భగభగ మండే సూర్యుని చూడు, అంగన్వాడి సత్తా చూడు అంటూ నినాదాలు చేశారు. పెరవలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు అంగన్వాడి కార్మికులకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. తాళాలు బద్దలు కొట్టే ప్రభుత్వానికి త్వరలో తాళాలు పడటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం సెక్టార్ లీడర్ ఎస్ రంగనాయకమ్మ, పెరవలి ప్రాజెక్టు ప్రెసిడెంట్ కే లక్ష్మి కుమారి, ఎం. జానకి, కె ఎన్ ఎస్ ప్రసన్నకుమారి, సిహెచ్ జ్యోతి, ఎమ్‌వి నరసమ్మ, జి. సువర్ణ లత, ఉషారాణి, పి. గిరిజ, నిర్మల, కె. విజయ కుమారి, కె. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనాధలకు అల్పాహారం, దుప్పట్లు అందజేత

విశాలాంధ్ర - చాగల్లు : ది సర్వే ఫౌండేషన్ ద్వారా దీనులైన వారికి, దిక్కులేని వారికి.. అనాధలకు అంగవైకల్యం కలిగిన వారికి ప్రతి రోజు టిఫెన్ మరియు సంవత్సరానికి ఒకసారి దుప్పట్లు, ఫ్రూట్స్, స్నాక్స్ అందిస్తున్నట్లు సర్వే ఫౌండేషన్ అధినేత రాజకుమార్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సంవత్సరం బ్రాహ్మణ గూడెం, గరప్పాడు,ముప్పవరం, ఊనగట్ల నందిగంపాడు, గౌరీపట్నం, దుద్దుకూరు, బందపురం, దేవరపల్లి , చెరుకుమెల్లి, చిట్యాల, వేళ్ళచెంతలగూడెం, బీమోలు, కొయ్యలగూడెం,దిప్పకాయలపాడు, యాదవోలులో మొత్తం 400 మందికి అందించామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో మల్లిపూడి రాజేశ్వర రావు, కండెల్లి రాజు, మన్విత, భాగ్యరాజు, గెల్లా పవన్, అరవిందు, చిట్టిబాబు, బ్రహ్మానందం, మంజు, ఇమ్మానియేల్ గడ్డియ్య, సత్యవేణి, నాని, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-పెరవలి : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె శనివారానికి ఐదో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా పెరవలి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ షేక్ షాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళు లర్పించారు.తదుపరి పెరవలి మండల ఇన్‌చార్జి తహసీల్దారు ఎ. కనకదుర్గకు వినతిపత్రం అందించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

సాబ్జీకి నివాళులు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఉద్యోగ, కార్మిక, సమస్యలపై పోరాడు తున్న మహోన్నత వ్యక్తి ఎం.ఎల్.సి. సాబ్జి అని సిఐటియు జిల్లా ఉపాధ్య క్షుడు శుక్లబోయిన రాంబాబు పేర్కొన్నారు. అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరాహార దీక్ష ఐదో రోజు చేరుకోవడంతో శనివారం దీక్ష శిబిరం వద్ద అంగన్వాడి ఉద్యోగులంతా కలిసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎం.ఎల్.సి సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలియ జేశారు. అనంతరం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, 26 వేల రూపాయలు వేతనాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి,మాధవి,జ్యోతి, చిట్టి తల్లి, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా విద్యార్థులు తయారవ్వాలని తపన ఫౌండేషన్ అధినేత గారపాటి సీతా రామాంజనేయ చౌదరి పేర్కొన్నారు. మండలంలో సరిపల్లి గ్రామంలో ఉన్న ఎం వి ఆర్ పాఠశాల కు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, తాన బుక్ ఆఫ్ రికార్డ్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన సందర్భంగా సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీతా రామాంజనేయ చౌదరి ఎంవిఆర్ పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అనంత శ్రీరామ్ మాట్లాడుతూ మన అందరం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదగగలమో, ఆ తరువాత మనకు చేయూతను అందించేది మాత్రం విద్యను అందించిన గురువేనని ఆయన అన్నారు.వీరు ఇరువురు కలిసి విద్యార్థులకు పలు సూచనలను ఇచ్చారు.అనంతరం గారపాటి సీతారామాంజనేయ చౌదరిని, అనంత శ్రీరామ్ ను, ఎల్ ఆర్ కృష్ణ బాబును, విద్యాసంస్థల చైర్మన్ కాకి నాగ వెంకటరత్నం ను, కాకి వరలక్ష్మి లను, ఘనంగా సన్మానించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల కిషోర్ ,వివేకానంద, బాల%శీ% నరేష్, కే అంచల తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల ఆందోళన

విశాలాంధ్ర-కాళ్ల : అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెకు వెళ్తామని కాళ్ల మండల విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు . వేలాది మందితో విజయవాడలో ధర్నా నిర్వహించినా ప్రభుత్వంలో ఎటువంటి మార్పు లేదని తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నామని వారు తెలియజేశారు. పెన్ డౌ న్ చేస్తావని, డిసెంబర్ 20 నుండి నెల వరకు సమ్మెలో పాల్గొంటామని తెలియజేశారు. తమ న్యాయమైన కోర్కలైన , జీతాల పెంపు,బకాయిల చెల్లింపు, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కనకరాజు ఎంఈఓ2కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మోహన్, అకౌంటెంట్ రోహిణి,సి ఆర్ పి లు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొడుతున్న ఐ.సి.డి.ఎస్ అధికారులు

విశాలాంధ్ర-పెనుగొండ: ఈనెల 15వ తేదీన ప్రారంభమైన రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టే పని శనివారం కూడా కొన సాగింది. ఈ మేరకు సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం పెనుగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఓ శ్రీనివాస్ దొర, తహసీల్దార్ ఎస్. గురుమూర్తి రెడ్డి తో అంగన్వాడీల పెనుమంత్ర ప్రాజెక్టు లీడర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టే అమానుషమైన చర్య ఆపాలని డిమాండ్ చేశారు. పెనుగొండ మండలంలో తామరాడ లో 2 సెంటర్లు, మునుమర్రు గ్రామాల్లో పగలగొట్టారని తెలిపారు. నిలుపుదల చేసే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం తాళాలు అడిగి తీసుకోవాలని మాత్రమే ఐసిడిఎస్ సంస్థకు బాధ్యత అప్పగించారని, తాళాలు పగల గొట్టాలని చెప్పలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, నాగిశెట్టి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదాపై డ్రాయింగ్ , వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - భీమడోలు: అవసరమైన మేరకు మాత్రమే విద్యుత్తును వినియోగించుకుంటూ విద్యుత్ పొదుపుకు ప్రతిఒక్కరూ సహకరించాలని భీమడోలు ఏడీఏ గోపాలకృష్ణ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా భీమడోలు హైస్కూల్ విద్యార్థులకు ఇంధన పొదుపుపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను ట్రాన్స్ కో అధికారులు నిర్వహించారు. పోటీలను ఏడీ గోపాలకృష్ణ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగ పొదుపుకు ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఎల్ఈడి బల్బులు, స్టార్ రేటింగ్ గల విద్యుత్ పరికరాలు వినియోగించాలని ఏడీ కోరారు.కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఏఈ రామస్వామి, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం

విశాలాంధ్ర-వీరవాసరం: అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని అంగన్వాడీలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.స్థానిక బస్టాండ్ సెంటర్లో 5వ రోజు నిరసన తెలిపారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు వాసుదేవరావు, సిపిఎం నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, జనసేన ఎంపిటిసిలు మౌనిక, విజయలక్ష్మి, వెంకటలక్ష్మిలు మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్వాడీల వేతనాల పెంపుపై జగన్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని, అంగన్వాడీ కార్మికుల సమ్మె విచ్ఛిన్నకర చర్యలు రాష్ట్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాల్సి ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు కనీస వేతనం అమలు చేయకపోవడం దారుణమన్నారు. రానున్న రోజుల్లో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి. నాగరత్నం, నిర్మల, లక్ష్మీ, వెంకటలక్ష్మి, శాంత కుమారి, నాగ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాల పెంపు తెదేపా పాలనలోనే

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : అంగన్వాడి కార్యకర్తలు తమ వేతనాలు పెంచాలని 5రోజులుగా చేస్తున్న నిరసన దీక్షలకు టిడిపి యువ నాయకులు బొమ్మాజీ అనిల్, పలువురు తేదేపా నేతలు సంఘీభావం తెలిపారు. శనివారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న శిభిరాన్నిమాజీ శాసనసభ్యులు గంటా మురళి రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్ చంద్రశేషు మండల పార్టీ అధ్యక్షులు సాయిల సత్యనారాయణ , టౌన్ పార్టీ అధ్యక్షులు రావూరి కృష్ణ,రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి ఆకుమర్తి రామారావు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ మాట్లాడుతూ అంగన్ వాడీల ఆందోళన న్యాయబద్ధం అని పేర్కొన్నారు.

ఏకగ్రీవంగా ఏపీటిఎఫ్-1938 జిల్లా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర -భీమవరం: ఏపీటిఎఫ్-1938 పశ్చిమగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులుగా బి.ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పి.వి.ఎస్.ఎస్.బి. రమణా రావు, గౌరవ అధ్యక్షులుగా బి.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా బీడీకే మహనీయం, పెద్దాడ రాజేశ్వరరావు, కార్యదర్శులుగా ఎస్.నిరీక్షణ, పి.నాగరాజు బి.ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భీమవరంలో పీఎస్ఎం గరల్స్ హైస్కూల్లో శనివారం నూతన జిల్లా ఆడహాక్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎన్నికల పరిశీలకులు ఏపీటిఎఫ్-1938 రాష్ట్ర కార్యదర్శి ఉదయబ్రహ్మం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో శాఖలు ఏర్పాటయ్యేలా నూతన జిల్లా కమిటీ కృషి చేయాలని, విద్యా ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాట పటిమతో ముందుకెళ్లాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పివిఎస్.రమణ మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించాల్సిన 11 వ పీఆర్సి బకాయిలతో పాటు, పీఎఫ్, ఏపీజిఎల్ఐ చెల్లింపులను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సరెండర్ లీవ్ బిల్లులను గత మూడు సంవత్సరాలుగా చెల్లించడం లేదని, సదరు చెల్లింపులకై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు ఓంప్రకాష్ మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్ రెండూ ఆమోదయోగ్యం కావని, ఉద్యోగఉపాధ్యాయులు కేవలం ఓపిఎస్ విధానాన్ని మాత్రమే కోరుకుంటున్నారని ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు తక్షణమే ఓపిఎస్‌ను వర్తింపచేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని, వారి కుటుంబాలకు ఆర్థికభద్రత కల్పించాలన్నారు. తొలుత ఇటీవల మృతి చెందిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సమావేశంలో నివాళులు అర్పించారు. భీమవరం రూరల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుమలేశ్వరి, శ్రీవల్లి, నరసాపురం డివిజన్ కన్వీనర్ పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.3కోట్లతో తారు రోడ్డు నిర్మాణం పనులు

విశాలాంధ్ర - పాలకొల్లు : పోడూరు మండలం పోడూరు గ్రామం నుండి కవిటం వరకు తారు రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శనివారం పోడూరు గ్రామంలో నిర్వహిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సువర్ణ రాజు, వైసిపి నాయకులు చేకూరి సూరిబాబు, మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు (చినబాబు), ఏఎంసి సభ్యులు గిరిబాబు, దేవస్థానం ప్రెసిడెంట్ సాయిబాబా, ఆర్ అండ్ బి ఏఈ మూర్తి తదితరులు పరిశీలించారు. రూ.3 కోట్ల వ్యయంతో గుమ్మ లూరు నుండి పోడూరు, పోడూరు నుండి కవిటం వరకు రహదారిని నాణ్యత ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు మండల ఉపాధ్యక్షులు ఇందుకూరి సీతారామ రాజు (చినబాబు) తెలిపారు.

జనసేన రాష్ట్ర ప్రచార విభాగం చైర్మన్‌గా వాసు

విశాలాంధ్ర - పాలకొల్లు : జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార విభాగం చైర్మన్ గా పాలకొల్లుకు చెందిన గవర ఉదయ శ్రీనివాస్ (బన్నీ వాసు) ను నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బన్నీ వాసు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన లోకల్ యాప్‌తో మాట్లాడుతూ జనసేన పార్టీని పటిష్టం చేసే విషయంలో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. పార్టీ అభివృద్ధికి అలుపెరగకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

శివస్వాములు పీఠం ఆధ్వర్యంలో వనసమారాధన

విశాలాంధ్ర-భీమడోలు: కార్తీకమాసం సందర్భంగా భీమడోలు గోదావరి కాలువ గట్టుపై ఉన్న శ్రీపార్వతి సమేత భీమేశ్వర శివ దీక్షాపీఠం వద్ద కార్తీకమాస వనభోజనాలను శివ మాలధారులు ఏర్పాటు చేసారు.ఆలయ గురుస్వామి పేరాబత్తుల వెంకటేశ్వరరావు, పీఠం నిర్వాహకులు ఆధ్వర్యంలో గ్రామస్తులు మూడువేల మందికి అన్నప్రసాదాన్ని శివస్వాములు ఏర్పాటుచేసారు. భీమడోలు, పరిసర గ్రామాల నుండి భక్తులు, అయ్యప్పమాలదారులు, భవానీ భక్తులు, శివస్వాములు భారీగా తరలివచ్చి అన్నప్రసాదం స్వీకరించారు.

నేడు సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణం

విశాలాంధ్ర-వీరవాసరం: మండలంలోని తోలేరులో ప్రసిద్ది చెందిన వల్లీదేవసేన సహిత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సం నేటి రాత్రి 7 గంటలకు జరుగుతుందని ఆలయ నిర్వాహకులు చవ్వాకుల సత్యనారాయణ తెలిపారు. మహోత్సవాల్లో భాగంగా శ్రీసుబ్రహ్మణ్యేశ్వర కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి జాతీయ స్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవ సభలో సినీ నటుడు ఆర్. నారాయణమూర్తి, రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణలను సత్కరించనున్నట్లు తెలిపారు.

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర -భీమవరం: టిడిపి హయాంలో మారుమూల గ్రామాలకు సిమెంట్ రోడ్లు విద్యుత్, మంచినీటి సరఫరా నిర్మాణపు పనులు జరిగాయని వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి నిలిచి రాష్ట్రం అప్పుల పాలయ్యిం దని జిల్లా టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ అన్నారు. భీమవరం మండలం కోవ్వాడ అన్నవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, క్లస్టర్ ఇన్‌చార్జి మెంటే గోపి, అల్లూరి సుబ్రహ్మణ్యరాజు, గ్రామ కమిటీ నాయకులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

విద్యావ్యాప్తికి మూర్తిరాజు కృషి ఎనలేనిది

విశాలాంధ్ర - గణపవరం: విద్యా దాత, మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు గ్రామీణ ప్రాంతంలో విద్య వ్యాప్తికి చేసిన కృషి వెలకట్టలేమని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం మూర్తి రాజు 104 వ జయంతి సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న మూర్తి రాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మూర్తి రాజు ఆశయాలను విద్యార్థిని విద్యార్థులు అలవర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : తుఫాను వలన నష్టపోయిన ఎస్ఎల్ఎస్ పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు కరటూరి శ్రీనివాస్ కోరారు. దేవరపల్లిలో ఆయన మాట్లా డుతూ అకాల తుఫాను వలన మంచి ఎదుగుదల లో ఉన్న పొగాకు నేలకు ఒరిగిందని కొన్నిచోట్ల పొగాకు మొక్కలు మునిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది ఎకరాల్లో పొగాకు పంట నష్టపోయిందని అన్నారు. పొగాకు పంటకు రీ షెడ్యూలు లేదా అదనంగా రుణాలు ఇప్పించాలని ఆయన కోరారు. ఈ విషయంపై రాజమండ్రిలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరతుకు వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మాధవరావుకు లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్‌కు పొగాకు బోర్డు ఆర్ఎం ఆదిశేషయ్యకు వినతిపత్రం అందజేశామని తెలిపారు.

ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి నివాళులు

విశాలాంధ్ర - చాగల్లు : ఉపాధ్యాయ ఉద్యమ నేత, ఎమ్ ఎల్ సి షేక్ సాబ్జీ అకాల మృతికి సంతాప సూచికగా శనివారం చాగల్లు ఎమ్ ఆర్ సిలో మండల విద్యాశాఖాధి కార్లు, ప్రధానోపాధ్యా యులు, యూటీఎఫ్ చాగల్లు మండల శాఖ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖాధికార్లు వి.ఖాదర్ బాబు,, సి హెచ్ శుభాకర్, ప్రధానోపాధ్యాయులు రమణ, నాగేశ్వరావు షేక్ అబ్దుల్ కరీం సూరిబాబు, కోటేశ్వరావు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసమూర్తి , అధ్యక్షులు జె. రాజశేఖర్ , ప్రధాన కార్యదర్శి రవి వర్మ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుంటాం

విశాలాంధ్ర - చాగల్లు : పేదల ఆకలి తీర్చుటకు, వైద్యం అందిం చేందుకు, ఉపాధి చూపించు టకు, న్యాయం అందించు టకు మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తమ ప్రయ త్నాలు ఎల్లపుడు ఉంటాయని ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు అన్నారు. సేవా కార్యక్ర మంలో భాగంగా శనివారం చాగల్లు మండలం నెలటూరు గ్రామంలో 10 నిరుపేద కుటుంబాలకు ఉచితంగా నాణ్యమైన బియ్యం 15 కేజీ లు చొప్పున గ్రామ నాయకులు గెడా శ్యాం కుమార్, రఖారావు, కొడమంచిలి పాప ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకా రంగారావు, అయినం సుబ్రమణ్యం, కేతావెంకటేశ్వరరావు, జోషి, మాణిక్యం,బోలిపో రమేష్, జొన్నకూటి బాబ్జి, వరిగేటి ధనరాజు, బి. శ్రీను, జె ప్రసాద్, కాగిత చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-గోపాలపురం : సుప్రీంకోర్టు సిఫార్సుల మేరకు అంగన్వాడీ కార్యకర్తలకు 26వేల రూపాయలు జీతం అమలు చేసి తన హామీని నిలబెట్టు కోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సవాల్ విసిరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్ల సమ్మె ఐదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పాత్రికేయులతో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎక్కువ శ్రమ దోపిడి తక్కువ జీతంతో పనిచేసే అంగన్వాడి కార్యకర్తల ఉద్యోగ భద్రత, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలంటూ పలు డిమాండ్లను ఆయన ప్రస్తావించారు. అనంతరం నల్ల రిబ్బన్లు నోటికి పట్టుకొని మౌన నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ల మండల అధ్యక్షురాలు ఎస్. రామలక్ష్మి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్లకు ఉమ్మిడి మద్దతు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆదేశాలు మేరకు, మాజీ కేంద్ర మంత్రి, సీడబ్ల్యూసీ సభ్యులు ఎంఎం పల్లంరాజు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ప్రతిపాడు మండల తహ శీల్దార్ ఆఫీస్ వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మహా ధర్నా కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మిడి వెంకటరావు, పీసీసీ సభ్యులు ధర్నాలకోట శ్రీను పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకటరావు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ న్యాయమైన డిమాండ్లు వెంటనే అమలు చేయాలని, సీఎం జగన్మోహన్రెడ్డి చేసిన పాదయాత్రలో అంగన్వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు రొంగల ఈశ్వరరావు, జిల్లా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు, ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ మెంబర్ పోతబత్తుల పెద్దబాబు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కార్యక్రమాల సమన్వయకర్తగా పెందుర్తి

విశాలాంధ్ర - రాజానగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టే కార్యక్రమాల సమన్వయకర్తగా పెందుర్తి వెంకటేష్ నియమితులైనట్లు పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. నియోజకవర్గ ఇన్చార్జిగా పెందుర్తి వెంకటేష్ రాజీనామాతో నియోజకవర్గ తెదేపా శ్రేణిలో అసంతృప్తి నెలకొంది.మరలా చంద్రబాబు నాయుడు నియోజకవర్గ ఇన్చార్జిగా బొడ్డు వెంకట రమణ చౌదరిని పరిచయం చేయడం,మాజీ శాసన సభ్యులు పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజవర్గాన్ని కంచుకోటగా నిలపడానికి ఇరువురు నాయకులు కలిసి పని చేస్తారని చెప్పిన విషయం పాఠకులకు విదితమే. కొన్నాళ్లపాటు స్తబ్దతగా ఉన్న వెంకటేష్ బాబు కార్యక్రమాలలో సమన్వయకర్తగా వ్యవహరిస్తారని పార్టీ నుండి ఉత్తర్వులు వెలువడడంతో నియోజకవర్గ నాయకులలో మరింత జోష్ పెంచిందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెంకటేష్ చంద్రబాబు కార్యక్రమాల సమన్వయకర్తగా నియామకం పట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి ఖండవిల్లి లక్ష్మి,వలవల రాజా, చిట్టూరి రంగారావుతో పాటు మూడు మండలాల తెలుగు తమ్ముళ్లు వెంకటేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

హెర్బాలైఫ్ ఇండియా, షులిని యూనివర్శిటీ ద్వారా డైరెక్ట్ సెల్లింగ్లో మేనేజ్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర- పశ్చిమగోదావరి: గ్లోబల్ న్యూట్రిషన్ కంపెనీ హెర్బాలైఫ్ ఇండియా, హిమాచల్ ప్రదేశ్ సోలన్ లోని షులిని యూనివర్సిటీ ఆఫ్ బయో టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ తొలిసారిగా ఒక ఒప్పందంపై సంతకం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ అనే సబ్జెక్టును చేర్చేందుకు సంయుక్తంగా ముందడుగు వేశాయన్నారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు హెర్బాలైఫ్ తో జరిగిన ఒప్పందంలో భాగంగా షులిని యూనివర్సిటీ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డైరెక్ట్ సెల్లింగ్ ఇన్ అకాడమిక్స్ (సీఈడీఎస్ఏ)ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ చొరవతో హిమాచల్ కు చెందిన ప్రముఖ యూనివర్సిటీలో బీబీఏ, ఎంబీఏ కోర్సుల్లో డైరెక్ట్ సెల్లింగ్ మేనేజ్ మెంట్ ఒక సబ్జెక్టు కావడం గమనార్హమన్నారు.ఈ మేరకు యూనివర్సిటీ యాజమాన్యం 2023-24 కొత్త అకాడమిక్ క్యాలెండర్‌లో ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను పొందుపరనుం దన్నారు. విద్యార్థులకు, వ్యాపారులుగా ఎదగాలని ఆశించే వారికి ఈ కోర్సు వల్ల అనేక లాభాలు జరుగుతాయని ఆశిస్తోంది అశా భావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మాత్ర మాత్రమే కాదు, భారత డైరెక్ట్ సెల్లింగ్ సెక్టార్‌కు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ హెర్బాలైఫ్ ఇండియా అజయ్ కన్నా వివారించారు.

వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం. కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక నుండి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరుకుని ఆలయ ప్రాకర మండపంలో సేద తీరుతున్నారు. శనివారం తెల్లవారుజామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కుబడులు చెల్లించుకునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పించుకుని సంప్రదాయ వస్త్రధారణలతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రతిక్షణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా హరి గోవిందా, అనే నామస్వారాలతో ఆలయమంతా మారుమోగింది. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హోమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువారాల నోము నోసుకొనే భక్తులు చందన వెంకటేశ్వర స్వామిని నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ వద్ద శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఆత్రేయపురం ఎస్సై బి. కిరణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

22న హర్ష అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - అమలాపురం : అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో హర్ష కుమార్ అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 22న ఏర్పాటు చేశారు. ఈ మేరకు 4 గంటలకు పార్టీ లకు అతీతంగా ఈ సమా వేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆహ్వాన కమిటీ తెలిపింది. సన్నాహక సమావేశం శనివారం అమలాపురం శుభ గృహలో నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా అందరికీ ఆహ్వానిస్తున్నామని హర్ష కుమార్ తెలిపారు. తాను ఎంపిగా పదేళ్లు పనిచేసి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేశానన్నారు. 22న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి అందరూ హాజరు కావాలని హర్షకుమార్ కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అంగన్వాడిల ఆగ్రహం

విశాలాంధ్ర - మామిడికుదురు : న్యాయ పరమైన డిమాండ్ల సాధనకై ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఉద్యమం ఉధృతమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అంగన్వాడిలు ప్రభుత్వా నికి అల్టిమేటం జారీ చేశారు. శనివారం మామిడికుదురు మండలం అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి మామిడికుదురు సెంటర్లో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల పెంచాలని, భీమ సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు.

అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా జనసేన పార్టీ

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన పార్టీ కాకినాడ సిటిలో పిఏసి సభ్యులు & కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నా శిబిరాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య సందర్శించారు. ఈసందర్భంగా తలాటం మాట్లాడుతూ అంగన్వాడి లకు మద్దతుగా తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సందేశాన్ని వారికి అందచేసి తమ మద్దతుని ప్రకటించారు. ఓట్లు అడుక్కొంటున్న వేళ హామీల మీద హామీలు ఇచ్చి తీరా వారి అవసరం తీరిపొయాకా పూచికపుల్లలా తీసెయడం ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నైజం అని ప్రజలకు తేటతెల్లం అయ్యిందన్నారు. అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి కార్యాలయల తాళాలను బద్దలు కొట్టి జులూం ప్రదర్శించడం వారి అదుపులోకి తీసుకోవడం చాలా దారుణమనీ దీనికి ఫలితం తప్పకుండా ఈ జగన్మోహన్ రెడ్డి అనుభవిచాలన్నారు. అంగన్వాడీలకు తమ మద్దతుని పార్టీ పిఏసి సభ్యులు & కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ అందచేస్తారనీ, వెనకడుగు వేసే ప్రసక్తేలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, మండపాక దుర్గాప్రసాద్, దారపు సతీష్, దుర్గా శివకుమార్, చీకట్ల వాసు, బట్టు లీల, మిరియాల హైమావతి, బండి సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై జగన్ కక్ష సాధింపు తగదు

విశాలాంధ్ర - రాజోలు : అంగన్వాడి ఉద్యోగులపై వైసీపీ ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్ ఆవేద వ్యక్తం చేశారు. రాజోలులో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించిన ర్యాలీలో, ఆయన పాల్గొని మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై కక్ష గట్టి ఉక్కుపాదం మోపడం జగన్ రెడ్డి నిరంకుశ, పెట్టుబడిదారీ విధానాలకు నిదర్శనమన్నారు. అంగన్వాడీ ఉద్యోగులుచేసిన తప్పేంటని తనను మించిన మహిళా పక్షపాతి ఎవరూ లేరంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు దంచికొట్టి జగన్ అంగన్వాడీలపై లాఠీచార్జ్, అక్రమ అరెస్టు, నిర్బంధాలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాగానే మాట తప్పిన జగన్‌ని అంగన్వాడీలు ప్రశ్నించడం తప్పెలా అవుతుందని అంగన్వాడీలకు జీతాల పెంచిన ఘనత చంద్రన్న కే దక్కుతుంది అన్నారు. అంగన్వాడి భవనాల తాళాలు పగలగొట్టడం, అంగన్వాడి కేంద్రాల్లో సచివాలయ సిబ్బంది చేస్తున్న ఆగడాలను ఆయన ఖండించారు. కే సుజాత మాట్లాడుతూ పనికి తగినంత జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఎమ్మెల్యే అంగన్వాడీలు ఒళ్ళు బలిసి సమ్మె చేస్తున్నారన్న మాటలను సీఎం జగన్మోహన్ రెడ్డి ఖండించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో కే రత్నకుమారి, కే సుభద్ర, రత్నకుమారి, వరలక్ష్మి, ప్రకాషమ్మ పటేల్ పాల్గొన్నారు.